

2 లో..

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 1 మార్చి 2026 పేజీలు : 14


# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం వద్దు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

పోచంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను, లబ్ధిదారులను ఆదేశించారు. శనివారం పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. పథకంలో ఎంపికైన లబ్ధిదారులు నిర్ణీత ప్రమాణాలు, విస్తీర్ణానికి అనుగుణంగా ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టితే బిల్లుల మంజూరు ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇంటి నిర్మాణ దశల ప్రకారం ప్రభుత్వం బిల్లులను

...మిగతా 2లో



## విశ్వశాంతి కోసం చారిత్రాత్మక దమ్మయాత్ర

ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ కర్ణాటకలోని గుల్బర్గా సిద్దార్థ బుద్ధ విహార్ నుండి ప్రారంభమైన బౌద్ధ దమ్మయాత్ర ఆదివారం సాయంత్రం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనానికి చేరుకోనుంది,ఈ యాత్ర ద్వారా తెలంగాణలో బుద్ధుని శాంతి సందేశం నూతన విప్లవాన్ని (క్రాంతిని) తీసుకురానుందని గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్ పేర్కొన్నారు

2 లో..

# గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలి

వైద్యులు పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల లో నిర్వహిస్తున్న వైద కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన



వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని, అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35% మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ,...మిగతా 2లో

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల గూడెపుకుంట తండలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా భూక్యా మోకేష్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా భూక్యా సంజయ్ మండల తాసిల్దార్ గా భూక్యా మీనాక్షి,మండల విద్యాధికారిగాజరుపుల జయంత్ ప్రధానోపాధ్యాయులుగా ధీరావత్ భార్గవి ఉపాధ్యాయులుగా భూక్యా అభివర్షిత గుగులోత్ ఐషు,గుగులోత్ అనుష,భూక్యా నిహారిక,గుగులోతు యామిని, పాత్రను పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల భోధన ఎలా ఉంటుందో స్వయనుభవం ద్వారా తెల్సుకుంటారు. ప్రాథమిక తరగతులలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల మనసులో చదువు మీద ఆసక్తి కలుగుతుంది గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల తండాలో ఇలాంటి కార్యక్రమం చేయడం వల్ల ఉపాధ్యాయుల యొక్క తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం వద్దు

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

పోచంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేస్తుందని, పనులు పూర్తి చేసే వేగాన్ని పెంచితేనే తదుపరి విడత చెల్లింపులు అందుతాయని తెలిపారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు పనులపై నిరంతరం పర్యవేక్షణ



కొనసాగించాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలిపై జిల్లా విద్యాధికార్లకు పిర్యాదు

చింతపల్లి ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పిహెచ్ఎస్)లో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలిపై అదే పాఠశాలకు చెంది ఉపాధ్యాయుడు కె.జగ్రామ్ శనివారం జిల్లా విద్యాధికార్లకు పిర్యాదు చేసారు.తనను మనశికంగా వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.పాఠశాల సిబ్బంది ముందు సైతం వివిధ సందర్భాల్లో ఉపాద్యాయుడు జగ్రామ్ పై విషంచిమ్మింట్లు మాట్లాడేదని ఆవేదన వ్యక్తం చేశారు.మిగతా ఉపాధ్యాయులకంటే మీరే రౌడీలా ప్రవర్తిస్తున్నారంటూ పలుమార్లు సూటిపోటి మాటలతో వేధించెదని ఉపాద్యాయుడు చెప్పుకొచ్చాడు.నిత్యం తనమిదనే ఫోకస్ పెడుతూ ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు.ఎప్పుడన్నా అత్యవసర సమయంలో సెలవు కోసం దరఖాస్తు పెట్టుకున్న సెలవు ఇచ్చేది కాదని చెప్పుకొచ్చారు.అయితే ఉపాద్యాయుడు జగ్రామ్ చిరకాల మిత్రుడైన సంజీవ కుమార్ పదవి విరమణ కార్యక్రమానికి వెళ్ళడానికి సెలవు ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా మిగతా ఉపాద్యాయులకన్న సెలవు మంజూరు చేస్తాగాని మీకు మాత్రం ఇవ్వనని వివిధ అభ్యంతరకారమైన పదజాలం వాడి ఇబ్బందులు పెట్టేవారని తెలిపారు.తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికార్లకు ఉపాద్యాయుడు కె. జగ్రామ్ పిర్యాదు చేసారు.

# గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సారించాలి

వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)





ఇంకా 65% మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# విశ్వశాంతి కోసం చారిత్రాత్మక దమ్మయాత్ర

అడుగుల్లో రక్తధారలు గుండెల్లో బుద్ధుని కరుణ

బౌద్ధ దమ్మయాత్రతో తెలంగాణలో

శాంతి క్రాంతి గగన్ మాలిక్

403 కిలోమీటర్ల పాదరక్షలు లేకుండా భిక్షువుల యాత్ర

థాయిలాండ్ పవిత్ర బుద్ధ ధాతువుల ప్రదర్శన

గగన్ మాలిక్,మల్లేపల్లి లక్ష్మయ్య వెల్లడి

నాగార్జునసాగర్,ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ కర్ణాటకలోని గుల్బర్గా సిద్ధార్థ బుద్ధ విహార్ నుండి ప్రారంభమైన బౌద్ధ దమ్మయాత్ర ఆదివారం సాయంత్రం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనానికి చేరుకోనుంది,ఈ యాత్ర ద్వారా తెలంగాణలో బుద్ధుని శాంతి సందేశం నూతన విప్లవాన్ని (క్రాంతిని) తీసుకురానుందని గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్ పేర్కొన్నారుశనివారం బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య,అక్షయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిద్ధార్థ హిట్టెంబరిలతో కలిసి నాగార్జునసాగర్ బుద్ధ వనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గగన్ మాలిక్ మాట్లాడుతూ నిశ్శబ్దమే ఒక శాంతి తుఫాను సుమారు 403 కిలోమీటర్ల మేర సాగుతున్న ఈ యాత్రలో బౌద్ధ భిక్షువులు అత్యంత సాహసోపేతంగా పాల్గొంటున్నారని గగన్ మాలిక్ పేర్కొన్నారు,పాదరక్షలు లేకుండా, కాళ్లకు గాయాలవుతున్నా లెక్కచేయకుండా కేవలం వస్త్రాలతో కట్టు కట్టుకుని ప్రపంచ శాంతి కోసం వారు నడుస్తున్న తీరు అద్వితీయమని కొనియాడారు.మౌనమే సందేశంగా వస్తున్న ఈ ధమ్మయాత్ర నిశ్శబ్దం ఒక శాంతి తుఫానును సృష్టించబోతోంది అని ఆయన వ్యాఖ్యానించారు,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశించిన విధంగా బుద్ధ ధర్మాన్ని అనుసరించడం ద్వారానే సమాజంలో సోదరభావం,కరుణ,మైత్రి పెంపొందుతాయని పిలుపునిచ్చారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ థాయిలాండ్ నుండి వచ్చిన పవిత్ర బుద్ధ ధాతువులను ఈ యాత్ర పొడవునా ప్రజలు దర్శించుకున్నారని తెలిపారు,మార్చి 1న సాయంత్రం దమ్మయాత్ర బుద్ధవనం చేరుకుంటుంది మార్చి 2 సాయంత్రం బుద్ధునితో నా ప్రయాణం అనే నాటక ప్రదర్శన ఉంటుంది,మార్చి3 దమ్మ ధ్యానంతో బుద్ధవనం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకోనుంది.మహా స్థూపంలో మూడు రోజుల పాటు ఉంచే ఈ పవిత్ర బుద్ధ ధాతువులను ప్రజలు పెద్ద ఎత్తున



సందర్శించాలని ఆయన కోరారు. ఈ యాత్ర మార్గమధ్యలో మసీదులు, చర్చిలు,దేవాలయాలు కులమతాలకు అతీతంగా ఘన స్వాగతం పలికాయని నిర్వాహకులు తెలిపారు.థాయిలాండ్‌కు చెందిన సన్ సక్ కోవిడో ఆధ్వర్యంలో సుమారు 80 మంది భిక్షువులు ఈయాత్రలో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమాల్లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,మంత్రి వివేక్ వెంకటస్వామి,స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొననున్నారు,ఈ సమావేశంలో బుద్ధవనం అధికారులు శ్యాంసుందర్ రావు, శాసన,రవిచంద్ర పాల్గొన్నారు.



# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

### రాష్ట్రానికే ఆదర్శం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం: రావెళ్ల సీతారామయ్య

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో విశ్రాంత ఉద్యోగుల 34వ సామూహిక జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య



ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫిబ్రవరి నెలలో జన్మదినం జరుపుకుంటున్న విశ్రాంత ఉద్యోగులందరితో కలిసి ఆయన సామూహికంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ పెన్షనర్స్ సంఘం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. విశ్రాంత ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వృద్ధాప్యంలో ఒంటరితనానికి లోనుకాకుండా, ప్రతిరోజూ సంఘ కార్యాలయానికి వచ్చి తోటి మిత్రులతో సమయం గడపాలని సూచించారు. సంతోషంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉండగలముని విశ్రాంత జీవనాన్ని ఉత్సాహంగా గడపాలని కోరారు. ఉపాధ్యక్షులు ఎస్ దాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ సెక్రటరీ రఘువర ప్రసాద్, వీరబాబు, పొట్ట జగన్మోహన్ రావు,ఠాగూర్, భూపాల్ రెడ్డి, బాలేమియా, భ్రమరాంబ, గురవయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బకాయిల సాధన దీక్షను విజయవంతం చేయండి

### రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పొనుగోటి కోటయ్య

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల కోసం మార్చి 2 నుండి 5 వరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పొనుగోటి కోటయ్య కోరారు. శనివారం కోదాడ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్



బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ బాలేమియా,షేక్ హుస్సేన్, మణిరం, ఆర్ వెంకటేశ్వర్లు, సిరంగి నరసింహారావు, జయమ్మ, వరప్రసాదరావు, వేములకోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తమ గ్రామ "గర్వం"...

### గవర్నర్ దృష్టికి గ్రామ సమస్యలు... అభివృద్ధి కోసం గ్రామస్తుల వినతి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి):**

తమ గ్రామానికి చెందిన గవర్నర్ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.తుంగతుర్తి మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని హైదరాబాద్ లోని లోక్ భవన్ లో శనివారం ఆ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం గవర్నర్ కు గ్రామంలో గల పాత ఇంటి స్థలాన్ని గ్రామ పంచాయతీకి ఇవ్వాలని, గ్రామంలో 50 లక్షల నిధులతో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, కర్విరాల నుండి గానుగబండ, వెంపటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయుటతోపాటు గ్రామంలో 50 ఇల్లు మంజూరు చేయాలని, బీసీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకువచ్చారు.తమ సమస్యల



పట్ల సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. గవర్నర్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, అశోక్ రెడ్డి, చిత్తరంజన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, గడ్డం శ్రీనివాసరెడ్డి,సుధాకరరెడ్డి, మాజీ సర్పంచ్ నల్లు రాంచంద్రారెడ్డి, వార్డు మెంబెర్ లు ఆశాలు, వెలిసాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య ,సింగల్ విండో డైరెక్టర్ కుశలవరెడ్డి, యనగందుల రాంచంద్రయ్య, పోలేపాక సోమయ్య, పోలేపాక రవి, పంజాల సతీష్, భూపతి సైదులు, పోలేపాక సతీష్, అబ్బగాని రవి, వై రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డేపల్లి లో స్వపరిపాలన దినోత్సవం



**నాంపల్లి,ఫిబ్రవరి,28(ప్రజాజ్యోతి)**

:మండలంలోని వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే అధికారులు, ఉపాధ్యాయులై తమ పాత్రలను పోషించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడారు. నేటి విద్యార్థులే రేపటి నాయకులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, పౌరులుగా ఎదుగుతారని, తరగతి గదులే దేశ భవిష్యత్తుకు పునాదులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్, లక్ష్మి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో చూపు లేని వారి జీవితాల్లో వెలుగులు

### మరణానంతరం నలుగురికి చూపు. స్వర్ణ భారతి ట్రస్ట్111వ నేత్రదానం

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణానికి చెందిన దేవిశెట్టి లక్ష్మీనారాయణ ఆకస్మిక మరణం పొందిన నేపథ్యంలో, ఆయన కుమార్తెలు శిల్ప, శృతి సామాజిక బాధ్యతతో బాధలో ఉండి కూడా తండ్రి నేత్రాలను దానం చేశారు. శనివారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ ప్రవీణ, రాజశేఖర్ సహకారంతో ఖమ్మం నేత్రాలయం వారిని సంప్రదించి నేత్రాలను దానం చేశారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికీ 111వ నేత్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మానవత్వంతో స్పందించిన కుటుంబ సభ్యులను ట్రస్ట్ అధ్యక్షులు అభినందించారు.



# సంక్షేమ పథకాల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యత నివ్వాలి

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని మర్యాదపూర్వకంగా కలిసిన బరపటి కోటేశ్వరరావు

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు కోరారు. శనివారం కోదాడలో ఎమ్మెల్యే ఉత్తమ్



పద్మావతి రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని మరిన్ని ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని, క్షేత్రస్థాయిలో అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.



# సాగర్ బీసీ గురుకులంలో సైన్స్ సంబరాలు

**ఆకట్టుకున్న విద్యార్థుల ఆవిష్కరణలు**

**భావి శాస్త్రవేత్తలకు వేదికగా పాఠశాల ప్రదర్శన**

**శాస్త్రీయ దృక్పథంతోనే నూతన ఆవిష్కరణలు సాధ్యం**

**పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్**

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

సామాన్యుల జీవితాల్లో సానుకూల మార్పు తెచ్చేదే అసలైన విజ్ఞానమని,అటువంటి విజ్ఞాన శాస్త్ర గమనాన్ని మార్చిన




మహనీయులు సి.వి.రామన్ అని నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు,శనివారం పాఠశాల ప్రాంగణంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు,ఉపాధ్యాయులు అత్యంత ఘనంగా నిర్వహించారు,ముందుగా భారతరత్న సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రామన్ భారతీయ మేధస్సును ప్రపంచ దేశాలకు చాటి చెప్పిందని గుర్తు చేశారువిద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా,ప్రతి అంశాన్ని పరిశోధనాత్మక దృష్టితో చూడాలని ఆకాంక్షించారు,నిత్యం కొత్త విషయాలను అన్వేషిస్తూ భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా




పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంది విద్యార్థులు తమ సొంత ఆలోచనలతో రూపొందించిన పలు నమూనాలు వారి ప్రతిభను చాటాయి ముఖ్యంగా కాలుష్య నివారణ పద్ధతులు సోలార్ ఎనర్జీ వినియోగంపై ప్రయోగాలు ఆకట్టుకున్నాయి అలాగే నిజవితంలో పనిని సులభతరం చేసే చిన్నపాటి ఎలక్ట్రానిక్ పరికరాలు,ఆధునిక సాగు పద్ధతులు,నీటి పొదుపుపై ఆకర్షణీయమైన ప్రదర్శనలు నిర్వహించారు ఈ ప్రదర్శనను ప్రిన్సిపాల్ రవికుమార్ ప్రారంభించి,ప్రతి స్టాల్‌ను సందర్శించారు విద్యార్థులు తాము తయారు చేసిన నమూనాల పనితీరును వివరించిన తీరును చూసి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ సంతోష్, ఉపాధ్యాయురాలు సరిత మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి సైన్స్ దినోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్టర్ గా కొప్పుల అంజిరెడ్డి

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ): మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్టర్ గా శనివారం కొప్పుల అంజిరెడ్డి నీ నియమించారు. వారిని వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూనివర్సిటీని రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే గొప్ప పేరుగాంచిన యూనివర్సిటీగా నిలుపుతానని విద్యార్థి సంఘాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల సురేష్, ఎంఎస్ఎఫ్



మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు మాచర్ల సుధీర్ మాదిగ, పిడిఎస్యు యూనివర్సిటీ అధ్యక్షులు హర్ష, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు వాడపల్లి నవీన్, టిఆర్ఎస్వి అధ్యక్షులు పాక రవి, డి ఎస్ యు అధ్యక్షులు నిరసన మెట్ల సుధీర్ మహారాజ్, నాయకులు సతీష్, శివ, నరసింహ, పాల్గొన్నారు.

# మార్చ్ 1నుండి విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమ్మె

**భువనగిరి,ఫిబ్రవరి 28**

(ప్రజాజ్యోతి)ఎస్పీ,డీసీ,ఎల్ కరెంట్ డిపార్ట్మెంట్లో మీటర్ రీడింగ్ చేసే, కార్మికులు,మార్చి ఒకటి నుంచి, సమ్మె చేయడానికి సిద్ధం, అవుతున్నట్లు హెచ్ 101,సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పక్కి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతు, ఎస్పీ,డీసీఎల్ లో,1600,మంది మీటర్ రీడర్లు, బిల్లులు కొడుతు న్నారని వారికి నెలకు 4,నుండి 5"వేల రూ,వరకే వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.చాలి చాలని జీతం తో ఇల్లు,గడవడం కష్టంగా, ఉందని,25 సం,నుంచి పని చేస్తున్నామని ప్రభుత్వం మమ్మల్ని గుర్తించాలని అన్నారు. అదే విధంగా ఎన్పీ,డీసీ,ఎల్ లో 30 రోజులు పని దినాలు కల్పించారు.ఇక్కడ కూడా ఎస్పీడీసీఎల్ లో కూడా 30 రోజులు పరిధిలో కల్పించాలని సీఎండీ కి, లేబర్ కమిషనర్ కి భువనగిరి టౌన్,ఏఈ,కి సమ్మె నోటీసులు అందజేయడం జరిగిందని కావున,మార్చి ఒకటి నుంచి నిరవధిక సమ్మె చేయుటకు నిర్ణయించామని తెలిపారు. సమ్మె కు కార్మికులందరూ విచ్చేసి విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు



# హాలియాలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలు

**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)**

హాలియాలో ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలను టైలర్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టైలర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అమెరికా దేశంలో 1819 లో జన్మించిన విలియమ్స్ అతి పిన్న వయసులోనే కుట్టు మిషన్ రూపొందించి ఫిబ్రవరి 28 న ప్రపంచానికి అందించాడని గుర్తు చేశారు.ఈ వృత్తిపైనే ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు.కుట్టు మిషన్ రూపొందించిన విలియమ్స్ ను గుర్తు చేసుకునే విధంగా టైలర్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముసిని యాదగిరి,ఆదిముల్ల ఆంజనేయులు,గడ్డం రమణయ్య, కృష్ణ,హరిబాబు,శంకర్,చైతన్య నాయక్,శ్రీను,చారి ,రాము,సతీలింగయ్య,వెంకటేశ్వర్లు,సూర్య నారాయణ,లక్ష్మీనారాయణ,జగన్నాథం,శేఖర్,వెంకన్న,స్రవంతి, నాగమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతీ విద్యాలయం పాఠశాలలో విద్యార్థుల శాస్త్రీయ నమూనాల ప్రదర్శన

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, పరిశోధన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్ మరియు బ్రిలియంట్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించి ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల సృజనాత్మకతను చూసి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడమే కాకుండా తమకు ఉన్న సందేహాలను ప్రశ్నిస్తూ నివృత్తి చేసుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. అలా చేస్తే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, పేరెంట్స్




కమిటీ అధ్యక్షుడు బూడిద శేఖర్, ఉపాధ్యాయులు విష్ణు యాసిన్ సుధాకర్ లలిత, సంతోష,సంధ్య మహేశ్వరి మాధవి,ఉపేంద్ర,గంగ, కృష్ణవేణి,లక్ష్మి, రేణుక లావణ్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు అభినందనీయం



**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ మాలే అరుణా సత్యనారాయణ రెడ్డి తిథి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని హెచ్ఎం శైలజ అన్నారు.శనివారం అనుముల మండలం పులిమామిడి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ హోదాలో చక్కగా పాత్రలు పోషించడం సంతోషదాయకమన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థులకు శనివారం చికెన్ తో భోజనం ఏర్పాటు చేశారు. నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సూచనల మేరకు దాతలు ముందుకు రావాలన్నారు. హెచ్ఎం గా సునంద,కలెక్టర్ గా అనుశ్రీ, ఎమ్మెల్యేగా చంటి విద్యార్థులు పోషించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి,రవీంద్రాచారి, శ్రీనివాస్ రెడ్డి,రవీందర్,సంధ్య, ఉమారెడ్డి,వినోద పాల్గొన్నారు.

# త్రిపుర గవర్నర్ ని కలిసిన బిజెపి నాయకులు



**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి యాదాద్రి లక్ష్మి నర్సింహ స్వామి ని దర్శించుకోవడానికి వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా యాదగిరిగుట్టలోని రాష్ట్రపతి భవన్ లో కలవడం జరిగింది వారి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి కాదురి అచ్చయ్య,ఆత్మకూర్ గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి దయ్యాల కుమారస్వామి, దేవినేని వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ను కలిసిన తుంగతుర్తి మండల బిజెపి నాయకులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి):



త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని శనివారం తుంగతుర్తి మండల బిజెపి నాయకులు కలిశారు,ఈ మేరకు హైదరాబాదులోని లోక్ భవన్ కార్యాలయంలో తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.గవర్నర్ ను కలిసిన వారిలో కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మల్లెపాక నవీన్,మరికంటి శ్యాం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# చిల్లంచర్ల వరలక్ష్మి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ

**మునగాల ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మీ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆమె ఎల్లప్పుడూ భర్త అడుగుజాడల్లో నడుస్తూ స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తూ వెన్నుదన్నుగా నిలిచారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన చిల్లంచర్ల వరలక్ష్మి అంతిమయాత్ర శనివారం మండల కేంద్రంలోని ఆమె నివాసం నుండి ప్రారంభం కాగా మొదటగా వరలక్ష్మి పార్థివ దేహం పై పశ్య పద్మ పార్టీ జెండాను కప్పి నివాళు లర్పించగా అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ పాల్గొని మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధాలు కొనసాగుతున్న రోజుల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులకు కార్యకర్తలకు ఆమె తన ఇంటిని భోజనశాలగా మార్చి అందరికీ ఆకలి తీర్చిందని, పార్టీ అవసరాల నిమిత్తం వచ్చిపోయే నాయకులకు కార్యకర్తలకు దారి ఖర్చులకు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం భర్త నడిచిన ఎర్రబాటలో నడుస్తూ పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాలను తమతో సమానంగా చూస్తూ వారందరి క్షేమం కోసం రేయింబగుళ్లు నిద్రాహారాలు మాని ఉద్యమకాంక్షతో కమ్యూనిస్టు పార్టీకి సేవ చేసిందన్నారు, ఎర్రజెండా అన్న ప్రజా ఉద్యమాలు అన్న ఆమెకు ఎంతో మక్కువ అని, తమ కుటుంబ సభ్యుల్ని కూడా కమ్యూనిస్టు భావాజాలంతో పెంచి పోషించి తమ పార్టీ అవసరాల కోసం తమ కుమారులనుపార్టీ కార్యకర్తలుగా మార్చిన దిశాలి వరలక్ష్మిఅమ్మ అని ఆమె త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, చిల్లంచర్ల రఘునాథం వరలక్ష్మమ్మ దంపతుల ఆశయాల సాధన కోసం వారు నమ్మిన సిద్ధాంతం కోసం తమ పార్టీ నాయకత్వం కట్టుబడి పని చేస్తుందని అదే తాము ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ,గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, ధనుంజయ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మేకల శ్రీనివాస్, కంబాల శ్రీను, నంద్యాల రామిరెడ్డి, దేవారం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, పైడిమరి వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, గరినే కోటేశ్వరరావు, కొప్పుల జైపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, సత్తిబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు, సిహెచ్ సీతారాం, వరలక్ష్మి కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండసత్యనారాయణ, గిరిబాబు, మరియు ఆర్యవైశ్య ప్రముఖులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు. వరలక్ష్మి అంతిమయాత్ర మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రదర్శనలో పాల్గొని ఆమెకు ఘనమైన నివాళులర్పించారు.



# ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి -- తాసిల్దార్ సరిత

**మునగాల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునగాల తాసిల్దార్ సరిత మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను కల్పించిందని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కులు, మహిళలు మరియు బాలల రక్షణకు సంబంధించిన నిబంధనలపై అధికారులు ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకునేందుకు పౌర హక్కులపై అవగాహన అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న ప్రజలు పౌర హక్కులపై మరింత సమాచారం తెలుసుకోవాలనే ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల



వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీవో శైలజ, పోలీస్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉప్పుల యుగంధర్ రెడ్డి, సెట్టిగిరి, పంది జాను, సీతయ్య, అక్కినపల్లి రవి, మహిళలు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు కేంద్ర నిధుల కేటాయింపు -- ఆత్మకూరులో ప్రధానికి పాలాభిషేకం



**ఆత్మకూరు, ఎం ఫిబ్రవరి 28: (ప్రజా జ్యోతి)**

భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు గాను భారత గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనెఱ పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాద్ ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ ఆత్మకూరు ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్, ఆత్మకూరు బూత్ అధ్యక్షులు లోడి వెంకన్న గౌడ్,పరకాల రాంబాబు గౌడ్,బబ్బూరి వీరస్వామి గౌడ్, కోరే లక్ష్మణ్ బబ్బూరి లింగం,బోడ స్వామి,బండారు సాయి ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతులకు తప్పని తిప్పలు

## పంటల కీలక దశలో ఎరువుల కోసం రైతుల పరుగులు

## సర్వర్ స్లో... సరఫరా లోటు.. రైతుల పరిస్థితి దయనీయం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

మండలంలోని రైతులు యూరియా ఎరువు కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రబీ సీజన్‌లో వరి పంటలు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా అందకపోవడం రైతుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. పంటల పెరుగుదలకు అత్యవసరమైన దశలో ఎరువులు అందకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.



**ఉదయం నుంచే క్యూల్లో రైతులు**

ఎరువుల దుకాణాల వద్ద తెల్లవారుజామునే రైతులు క్యూల్లో నిలబడుతున్నారు. టోకెన్ల కోసం తోపులాటలు, గంటల తరబడి నిరీక్షణ సాధారణంగా మారింది. అయితే స్టాక్ పరిమితంగా ఉండటంతో చాలామంది రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందడం లేదు. కొందరికి ఒకటి లేదా రెండు బస్తాలు మాత్రమే ఇస్తుండటంతో మిగిలిన అవసరాల కోసం మళ్లీ రావాల్సి వస్తోంది."మూడోసారి వస్తున్నాను... ఇంకా పూర్తిగా దొరకలేదు. పొలంలో పని వదిలేసి ఇక్కడే తిరుగుతున్నాం" అని ఒక రైతు వాపోయాడు."వరి పంట పసుపు రంగులోకి మారుతోంది. ఇంకో రెండు రోజులు ఆలస్యం అయితే నష్టం తప్పదు" అని మరో రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

**డిజిటల్ విధానంతో ఇబ్బందులు**

ప్రస్తుతం ఎరువుల పంపిణీ డిజిటల్ నమోదు విధానంలో జరుగుతోంది. ఆధార్ లింక్, ఓటీపీ నమోదు తప్పనిసరి కావడంతో సర్వర్ సమస్యలు రైతులకు ఇబ్బందిగా మారుతున్నాయి. ఓటీపీలు ఆలస్యంగా రావడం, నెట్‌వర్క్ సమస్యలు, సాంకేతిక లోపాలు కారణంగా సరఫరా ప్రక్రియ మందగిస్తోంది. దీంతో రైతులు పొలాల్లో పనులు వదిలి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.కొంతమంది రైతులు ఆధార్ నమోదు సమస్యల కారణంగా ఎరువు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాంకేతిక లోపాలు వెంటనే పరిష్కరించకపోతే రైతుల కష్టాలు మరింత పెరుగుతాయని వారు హెచ్చరిస్తున్నారు.

**పంటలపై ప్రభావం**

వరి పంటలో కీలక దశలో యూరియా అందకపోతే మొక్కల పెరుగుదల మందగించి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పంటలు పసుపురంగులోకి మారుతున్నాయని రైతులు చెబుతున్నారు. సమయానికి ఎరువు అందకపోతే ఎకరాకు దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

**ప్రభుత్వంపై రైతుల విజ్ఞప్తి**

మండలంలో సరిపడా యూరియా నిల్వలు వెంటనే అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పంపిణీలో పారదర్శకత పాటించి, ఒక్కో రైతుకు అవసరానికి తగ్గట్లు ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటేనే పరిస్థితి చక్కబడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

అడ్డగూడూరు ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)..

మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలోని రేపాక డి , ఆజింపేట, వెల్దేవి లక్ష్మీదేవికాల్వ, ధర్మారం గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 10 లక్షలు నిధులతో ప్రభుత్వం మహిళా సమైక్య భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆత్మగౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందన్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీలు నిర్మించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, ఎంపీడీవో శంకరయ్య, పంచాయతి రాజ్ ఏఈ బుగ్గ మల్లేశం, ఏపిఎం కళావతి,రేపాక (డి )సర్పంచ్ ముక్కామల శ్రీకాంత్, అజీంపేట సర్పంచ్ కన్నెబోయిన లింగస్వామి, వెల్దేవి సర్పంచ్ రాచకొండ కొంద రమేష్,లక్ష్మీదేవి కాల్వ సర్పంచ్ వల్లంబట్ల రమాదేవి పూర్ణచందర్, ధర్మారం సర్పంచ్ మేరీ ఆనంద్, కంచనపల్లి సర్పంచ్ చేడే అంబేద్కర్,ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య,పోగుల మహేష్, రోడ్డ మల్లేష్, ననుబోతు సమ్మయ్య, మంటిపల్లి గంగయ్య, సీసీలు ప్రసాద్, యాదయ్య, మహిళా సంఘాల అధ్యక్షులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం భాయ్ బహేన్ కే లియే సీఎం రేవంత్ రెడ్డి క తోఫా తయ్యార్ హై

**భువనగిరి,ఫిబ్రవరి 28**

(ప్రజాజ్యోతి)పవిత్ర,రంజాన్ మాసం నడుస్తున్న,సందర్భంగ రాష్ట్రంలోని,ముస్లిం మైనారిటీ లకు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ క తోఫా పంపించారని యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని జయమ్మ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడ ముస్లిం మైనారిటీ లకు పవిత్ర,రంజాన్ మాసం లో ఉపవాస దీక్షలు పూర్తి చేసుకొని,సంతోషం గా రంజాన్ పండుగను జరుపుకో వాలనే ఉద్దేశం తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ తోఫా పంపించారని అన్నారు. ఇందులో కుర్తా పైజమా సారి ఒక సూట్ ఉంటుందని అన్నారు.అదే విధంగా,ఇఫ్తార్ పార్టీ నిర్వహించడానికి తేదీ ని ప్రకటిస్తామని తెలిపారు అలాగే భువనగిరి నియోజక






వర్గానికి 3లక్షలు, ఆలేరు నియోజకవర్గానికి 2, లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలో మీటింగ్ ఏర్పాటు చేసి రంజాన్ తోఫా లను మసీద్ కమిటీ అధ్యక్షులకు అందజేస్తా మని, మసీద్ కమిటీ వారు,తమ వార్డుల్లో ఉన్న నిరుపేదలకు అందించాలని సూచించారు..అందరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఇతర వివరాలకు జూనియర్ అసిస్టెంట్ మజీద్ ను సంప్రదించాలని కోరారు.

# అర్ధరాత్రి వాహన తనిఖీ పేరుతో వాహనదారుడిపై దాడి

**కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలంటూ బాధితుడి విజ్ఞప్తి**

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

ఆత్మకూర్(ఎం) మండలంలో అర్ధరాత్రి వాహన తనిఖీ సందర్భంగా వాహనదారుడిపై కానిస్టేబుళ్లు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహబూబాబాద్ జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన ధర్మారం శ్రీశైలం (26) ఈ ఘటనకు గురైనట్లు ఆరోపించాడు. బాధితుడి వివరాల ప్రకారం, ఈ నెల 26వ తేదీ రాత్రి సుమారు 11.30 నుంచి 12 గంటల మధ్య తన తల్లితో కలిసి కారులో హైదరాబాద్‌కు వెళుతుండగా, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది వాహన తనిఖీ పేరుతో వాహనాన్ని ఆపడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా బ్రీత్ అనలైజర్‌లో '0' రీడింగ్ వచ్చిందని బాధితుడు తెలిపారు. అనంతరం వాహన నంబర్‌పై ఈ-చలాన్ పరిశీలించి రూ.2,600 పెండింగ్ ఉన్నట్లు తెలిపి వెంటనే చెల్లించాలని ఒత్తిడి చేశారని ఆరోపించారు. తాను ఉదయం చెల్లిస్తానని, తల్లితో కలిసి గ్రామానికి వెళుతున్నానని చెప్పినా వినకుండా అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి దిగారని,తనపై దారుణంగా ప్రవర్తించారని శ్రీశైలం వాపోయాడు. ఈ ఘటనను చూసి తల్లి జోక్యం చేసుకుని ఆపాలని వేడుకున్నప్పటికీ వినలేదని, ఈ క్రమంలో ఆమె అపస్మారక స్థితికి చేరుకున్నారని తెలిపాడు. తనపై దాడి చేసిన హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌తో పాటు సంబంధిత కానిస్టేబుళ్లపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

# విద్యార్థినుల సౌకర్యాలపై రాజీ లేదు

## మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి

## – జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

## పోచంపల్లి ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన, పోషకాహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సిబ్బందికి సూచించారు. శనివారం పోచంపల్లి మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థినుల నివాస సదుపాయాలు, భోజన వసతి, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు, విద్యా వాతావరణాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.







విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి, మెనూ ప్రకారం పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. గదుల పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుత్ సరఫరా, వైద్య సేవల అందుబాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వసతి గృహంలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. వారు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, భద్రత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచంపల్లి ఇక్కత్‌కు కలెక్టర్ ప్రశంసలు

## కార్మికుల సాధకబాధలు విన్న కలెక్టర్

## చేనేత సహకార సంఘం, యూనిట్లను సందర్శించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**



పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘం మరియు చేనేత యూనిట్లను శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. చేనేత రంగ పరిస్థితులు, కార్మికుల జీవన స్థితిగతులు, ఉత్పత్తి--విక్రయ వ్యవస్థలపై ఆయన సమగ్రంగా అవగాహన పొందారు. మొదటగా చేనేత సహకార సంఘాన్ని సందర్శించిన కలెక్టర్, సంఘంలో ఎంతమంది సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నారో, తయారైన చీరలను ఎక్కడ విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ విస్తరణ, ఆదాయ వృద్ధి దిశగా అవసరమైన సూచనలు చేశారు. తదుపరి సాయిని భరత్ చేనేత యూనిట్‌ను సందర్శించి, చేనేత చీరల తయారీ ప్రక్రియను దశల వారీగా పరిశీలించారు. పట్టుదారం సిద్ధం చేయడం నుంచి నూలు రంగులు అద్దడం, డిజైన్ ప్రకారం టై-అండ్-డై విధానంలో ముందుగానే ముద్రణ చేయడం, అనంతరం నేయడం వరకు ప్రతి దశను కళాకారులు వివరించారు. కార్మికుల కళా నైపుణ్యాన్ని కలెక్టర్ కొనియాడారు. ప్రసిద్ధ పోచంపల్లి ఇక్కత్ చీరల ప్రత్యేకతలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, దేశ విదేశాలలో ఈ చీరలకు ఉన్న డిమాండ్ గురించి తెలుసుకున్నారు. రంగుల సమన్వయం, సంప్రదాయ డిజైన్ శైలి, చేతి నైపుణ్యం పోచంపల్లిని చేనేత రంగంలో ప్రత్యేక స్థానంలో నిలిపాయని అభినందించారు. అనంతరం చేనేత కార్మికుల ఇండ్లను సందర్శించి వారి జీవన స్థితిగతులు తెలుసుకున్నారు. నెలవారీ ఆదాయం ఎంత వస్తుంది, పట్టుదారం ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారు, తయారైన చీరలు ఎక్కడ విక్రయిస్తున్నారు వంటి విషయాలు



అడిగి తెలుసుకున్నారు. తమ సాధకబాధలను వివరించాలని కోరుతూ, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావచ్చని భరోసా ఇచ్చారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, చేనేత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏడిఓ బాలమోహన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ భారత వాసుదేవ్, సోసైటీ సభ్యులు, స్థానిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రయోగాత్మక విధానం ఎంతో అవసరం

## తుంగతుర్తి మేరీ మదర్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**తుంగతుర్తి, ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి):**

శాస్త్ర సాంకేతికతలో దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన సీవీ.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని డైరెక్ట్ సైన్స్ ఆఫీసర్ రామ్ దేవరాజ్ అన్నారు.






శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరాజ్ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ప్రిన్సిపాల్ మెర్సీ మరియు ఉపాధ్యాయులతో కలిసి సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి.. విద్యార్థుల కృషిని అభినందిస్తూ..విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థుల్లో విజ్ఞాన పిపాసను పెంచేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని సూచించారు. విద్యార్థులు తయారు చేసిన అనేక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ సిస్టర్ జూలియా, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మెరీనా, స్టాఫ్ సెక్రెటరీ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ వేదికపై యువ ప్రతిభా “జెనెక్స్--2026”



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దేశముఖీ గ్రామంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం “జెనెక్స్--2026” సైన్స్ ఎక్స్‌పో జరిగింది. బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక ప్రాజెక్టులు, మోడల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. సైన్స్ ఎక్స్‌పోతో పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, గేమ్స్ క్యాంపస్‌లో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. కార్యక్రమంలో డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి సహకరించాలి

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గిరిజన సర్పంచుల వినతి

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి) : గిరిజన గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని సంస్థాన్ నారాయణపురం మండల గిరిజన సర్పంచులు కోరారు. శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో పలువురు గిరిజన సర్పంచులు కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో అనేక సమస్యలు నెలకొన్న అన్నారు. వీధి దీపాలు సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యలు విద్యుత్ సమస్యలు మహిళా సంఘాలకు భవనాలు గ్రామపంచాయతీ పవనాలు ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వివరించారు. అన్ని గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం నిధులు



మంజూరు చేయించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్లతో సమావేశాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాధానగర్ తండా సర్పంచ్ లక్ష్మీ శ్రీరామ్ నాయక్, కడీల బాయ్ తండా సర్పంచ్ లక్ష్మీ సాగర్ నాయక్, తంబావి తండా సర్పంచ్ జగన్ నాయక్, వాచ్య తండా సర్పంచ్ సుధాకర్ నాయక్, కడప గండి తండా సర్పంచి రాము నాయక్, రాచకొండ సర్పంచ్ కవితా రఘునాయక్, మరి బాయ్ తండా సర్పంచ్ కిషన్ నాయక్, గంగ మూల తండా సర్పంచు లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ బహుకరణ



**గుండాల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని అంగన్వాడి కేంద్రానికి ఉప సర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ ఫ్యాన్‌ను బహుకరించారు. వేసవి కాలం దృష్ట్యా చిన్నారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఫ్యాన్‌ను అందజేసినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు దాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రొయ్యల సునీత మాట్లాడుతూ, కేంద్ర అభివృద్ధికి తోడ్పడిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. సూపర్వైజర్ షమీమ్ బి మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

## – డీఈవో బొల్లారం బిక్షపతి

**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని నల్లగొండ జిల్లా డీఈవో బొల్లారం బిక్షపతి అన్నారు. శనివారం హాలియా పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల బీసీ ఎస్సీ విద్యార్థుల వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నించి వారి అవగాహన స్థాయిని పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభ పై సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఎస్సీ, బీసీ విద్యార్థుల వసతి గృహాలను తనిఖీ చేసి వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ రఘు,మండల విద్యాధికారి ముచ్చర్ల సీనయ్య, కేజీబీవీ ఎస్ఓ హైమావతి,హాస్టల్ వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**ఆలేరు ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఓదాలలో పాఠశాలకు వచ్చి విద్యను ఉపాధ్యాయులు ఏ విధంగా అభ్యర్థించినారు విషయంపై చర్చించారు. ప్రతి ఒక విద్యార్థి వివిధ హోదాతో పాఠశాలకు వచ్చారు. వారు చెప్పే విద్యా బోధనలు విద్యార్థులు ఇంపుగా ఇన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగుల గాని నరసయ్య, ఉప సర్పంచ్ మౌనిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు అఖిల, ఏఎంసీ చైర్మన్ కౌసల్య, అంగన్వాడి టీచర్ యాదలక్ష్మి, వార్డు సభ్యులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పారుపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ) రాజపేట మండల పరిధిలో ని పారుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు అధికారులుగా రాజకీయ నాయకులుగా వ్యవహారించారు. ముఖ్యమంత్రిగా మహావీర్ చంద్ర, విద్యాశాఖ మంత్రిగా గిరెడ్డి స్నేహ, ఎమ్మెల్యేగా వైష్ణవి, అడిషనల్ కలెక్టర్లుగా అజయ్ శ్రావిక నందిని, ఎంపీగా రుచిత, డీఈవోగా అనూష, ఎంఈఓ గా భాను, శ్రీ ఎంపీడీవో గా అవంతిక, సర్పంచిగా సాయికిరణ్, ఎమ్మార్వో భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా భవ్య మిగిలిన వారిలో కొంతమంది ఉపాధ్యాయులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ మాట్లాడుతూ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులైన కృపా



ప్రచారిని, రాంప్రసాద్, రవళి, నర్మద, రజిని లు పాల్గొన్నారు.

# సంస్కృతి స్కూల్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు





**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):**

మండల పరిదిలోని సంస్కృతి స్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో కరస్పాండెడ్ కట్ట వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనలను పరిశీలించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని సత్కరిస్తున్న చైర్మన్ గుడిపాటి, పాలకవర్గం.



### చైర్మన్ గుడిపాటి ప్రత్యేక శ్రద్ధతో గట్టెక్కనున్న మదర్ డైరీ.....

### ముఖ్యమంత్రి చొరవతో ప్రభుత్వ విప్ ఎంపి సహకారంతో సమస్య పరిష్కారం.....

రాజాపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ) పీకల లోతు కష్టాలు నష్టాలలో కూరుకుపోయిన మదర్ డైరీ కి మంచి రోజులు రానున్నాయి. చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్లతో కలిసి చేసిన కృషి త్వరలో ఫలించనుంది. దీంతో మదర్ డైరీ లోని 500 ఉద్యోగుల ఉద్యోగ భద్రత, వేలమంది పాడి రైతుల శ్రేయస్సు కు డోకా లేకుండా పోతుందని నమ్మకం ఏర్పడింది. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎన్డీడిపితో ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఉద్యోగులను వాడి రైతులను సంస్థ శ్రేయస్సు లను దృష్టిలో పెట్టుకుని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. దీంతో ఉమ్మడి రెండు జిల్లాల పాడి రైతుల బకాయి బిల్లుల చెల్లింపు తో పాటు, మదర్ డైరీ కి కొద్ది కాలం తర్వాత పూర్వవైభవం రానుంది. రాను రాను సబ్సిడీపై దాణా మందులు ఆర్థిక వెసులుబాటు ఉద్యోగ భద్రత మార్కెటింగ్ రంగంలో ప్రైవేటు డైరీలతో దీటుగా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో పాలు పోసిన రైతులు తిరిగి మాతృ సంస్థకు వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పాడి రైతుల కుటుంబ సభ్యులకు ధీమా కల్పించే విధంగా మున్ముందు గుడిపాటి పాలకవర్గం అడుగులు వేస్తుందని ఆశిస్తున్నారు

# ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్ అందజేత

### మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు రహీం షరీఫ్

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి) : సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ వీల్ చైర్ ను అందజేశారు. శనివారం రహీం షరీఫ్ మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు ఆసుపత్రికి వచ్చిన సమయంలో ఆస్పత్రి లోపలికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి ఇబ్బందులను తొలగించడానికి నా వంతు సహాయంగా వీల్ చైర్ను అందజేయడం జరిగింది తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలకు అండగా ఉంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీనా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రాజపేట మాంటిసోరి హై స్కూల్ లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు

**రాజాపేట, ఫిబ్రవరి 28: (ప్రజా జ్యోతి )**

రాజాపేట మొంటెస్సోరి హై స్కూల్ లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సి.వి. రామన్ సేవలను స్మరించారు. విద్యార్థులు ప్రత్యేక సభలో పాల్గొని శాస్త్ర ప్రదర్శనలో సృజనాత్మక నమూనాలు, చిన్న ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణ భావనను పెంపొందించింది. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ శాస్త్రీయ ఆలోచన అవసరాన్ని తెలియజేశారు. కార్యక్రమం అందరి అభినందనలతో ముగిసింది.



# అధునాతన సాంకేతికను అభివృద్ధి పరచాలి....

హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)

విద్యార్థులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరిచేందుకు మరిన్ని ఆవిష్కరణలు చేపట్టాలని మండల తహసీల్దార్ రఘు తెలిపారు. హాలియాలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం సైన్స్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎగ్జిబిట్స్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవం పెరగడం ద్వారా ఏ ఐ లాంటి నూతన ఆవిష్కరణలు ఏర్పడుతున్నాయని భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఆవిష్కరణలు కనుగొని దేశ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. అంతకుముందు పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగంలో నిర్వహించిన స్పోర్ట్స్ డేను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ఎడవల్లి సుజిత, పాఠశాల ఇంచార్జ్ ఎస్కే యాస్మిన్, ఏవో చాపల నరేందర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఒక్కరోజు అధికారులు అయినవేళ



ఆలేరు ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి

విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా చలామణి అవుతూ తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పిన వేల శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సప్పరి పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్గా హార్దిక్, జిల్లా విద్యాధికారిగా లాస్య, ప్రధానోపాధ్యాయులు మనోహ, మానస, రిషిక్, సాక్షిత్ , భరత్ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీఎస్ చైర్మన్ సుధ గాని భబిత, సత్యనారాయణ అధికారులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్ లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివి ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ నీలిమ స్వాతి ఇందిరా పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు కవుల సభల్లో కోదాడ కవి రవికుమార్ కు ప్రశంసలు

### మాతృభాషపై రవికుమార్ కవితలు అద్భుతం పొట్లూరి హరికృష్ణ

కోదాడ టౌన్,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):

కోదాడ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ తెలుగు కవుల మహాసభలు ఘనంగా



జరిగాయి. ఈ కవి సమ్మేళనంలో కోదాడ ప్రాంతానికి చెందిన యువ కవి, ఎన్నారై రేడియో వ్యాఖ్యాత రవికుమార్ రాసిన కవిత ఉత్తమ కవితగా ఎంపికై పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా పొట్లూరి హరికృష్ణ మాట్లాడుతూ నవ ధూర్జటి బిరుదాంకితుడైన రవికుమార్ మాతృభాషపై ఉన్న మక్కువతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సాహిత్యాన్ని సృష్టిస్తున్నారని కొనియాడారు. తెలుగు భాషా వికాసానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.




# ఉన్నత లక్ష్యం కోసం విద్యార్థులు నిరంతరం కృషి చేయాలి

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్




మిర్యాలగూడ, ఫిబ్రవరి 28, ( ప్రజాజ్యోతి ):

ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని శనివారం పాఠశాలప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ధర్మనాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ పాఠశాల స్థాపితమై సుమారు 75 సంవత్సరాలుపూర్తయినది పాఠశాలలో ఎందరో విద్యార్థులు చదివి ఉన్నత స్థానంలో స్థిరపడినారన్నారు. ఘన చరిత్ర గలదన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయసహకారా లు అందిస్తానన్నారు. ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని, విద్య పేదరికం దూరం చేస్తుంద న్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికిచేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని జి.బేబీరాణివిద్యార్థులందరికీ సొంత ఖర్చుతో భోజనాన్ని అందించారు. వారిని ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కొర్ర కృష్ణకాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్,అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, వినోద, కాంతయ్య, మీనా, జానయ్య, జంగయ్య, స్వామి, లక్ష్మయ్య, భవాని, శాంతాబాయి, సుప్రజ,రేణుక, తనూజ, ధనమ్మ,పేరయ్య, మంగమ్మ పాల్గొన్నారు.

# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో అడ్వకసి అవగాహన సధస్సు

### ప్రతి గ్రామాన్ని ఎయిడ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేల చూడాలి

### ప్రతి ఒక్క సర్పంచ్ పై కీలక బాధ్యత ఉంది

### డిస్టిక్ పంచాయతీ రాజ్ ఆఫీసర్ శంకర్ నాయక్



నల్గొండ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కు చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రోజున నల్లగొండ జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో డిస్టిక్ పంచాయతీ రాజ్ ఆఫీసర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎయిడ్స్ నిర్మూలించడానికి కౌన్సిలర్స్,ల్యాబ్ టెక్నీషియన్స్ వివిధ స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. ఈ ప్రయత్నంలో భాగంగా దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు కాబట్టి ప్రతి గ్రామాన్ని ఎయిడ్స్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేలా ప్రతి ఒక్క సర్పంచ్ లు ప్రథమ పౌరులుగా మనపై కీలక బాధ్యత ఉందని సూచించారు. అవగాహన సదస్సు నిర్వహిస్తున్న సంపూర్ణ సురక్ష కేంద్ర వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. సంపూర్ణ సురక్ష మేనేజర్ కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ.. అందరూ రిస్క్ ఉన్న ప్రాంతాలలో మా సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు పెడుతున్నామని మీ మీగ్రామంలో రిస్క్ ఉన్నట్లయితే సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని సంప్రదించవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ రాఘవరావు వెంకటేశ్వర్లు ఎంపీడీవోస్ ఎంపీఓ పలు గ్రామాల సర్పంచులు రోజగార్ సేవక్స్, ఐ సి టి సి కౌన్సిలర్ రామకృష్ణ, డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ చింతల లింగస్వామి సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్ ,ఔట్రిచ్ వర్కర్స్ వేణు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



కోదాడ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):

కోదాడ సివి రామన్ పరిశోధన ఫలితాన్ని పురస్కరించుకొని నేషనల్ సైన్స్ డే గా శనివారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా ఈజీఎమ్ మురళీకృష్ణ, ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈజిఎం మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన జ్ఞానాన్ని సంపాదించుకుంటూ ఆ జ్ఞానంతో అభివృద్ధి చెందుతూ మంచి విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థులు సివి రామన్,అబ్దుల్ కలాం లాంటి మేధావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. నేడు ప్రపంచంలో మొత్తం సైన్స్ మీదనే ఆధారపడి నడుస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ గోపాలస్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చొల్లేటి శివకుమార్ పుట్టినరోజు అన్నదానం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి): ప్రతినిత్యం నిరుపేదలకు మరియు నిస్సహాయులకు, భిక్షాటన చేసేవారికి



నిత్యం ఉచిత భోజన అందిస్తున్న మన స్వచ్ఛంద సేవ సంస్థ 501 రోజు శనివారం రోజున చిట్యాల మండలం, చిన్న కాపర్తి గ్రామానికి చెందిన చొల్లేటి శివకుమార్ జన్మదిన సందర్భంగా వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొల్లేటి బిక్షపతి రాజేశ్వరి, చోల్లేటి సాయిరాం, దేవాన్ష్, రిత్విక్ పాల్గొన్నారు.

## సైన్స్ తో అద్భుతాలు - ఎస్కే ఫాతిమా బేగం

చింతలపాలెం మేళ్లచెరువు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : : జడ్పిహెచ్ఎస్ రేవూరు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం సైన్స్ వర్క్షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్కే ఫాతిమా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎస్కే ఫాతిమా బేగం మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ దృక్పథం పెంపొందించడం, శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె నరసింహారావు, ఎన్ శ్రీరంగ రాజు, ఎస్ వి రామలింగేశ్వర రావు, ఎస్ శ్రీనివాస్ రావు, బి ఎస్ తబిత, బి రవి, సిహెచ్ నాగ వాసవి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రంజాన్ అత్యంత భక్తి శ్రద్దలతో పాటించాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





మిర్యాలగూడ,ఫిబ్రవరి 28, ( ప్రజాజ్యోతి ):

పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభమైన రెండవ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని ఆరాఫత్ (చిన్న) మస్జీద్లో మైనారిటీలతో కలిసి శుక్రవారం రాత్రి తరావిహ్ నమాజ్ పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) ముస్లింలందరికీ పవిత్ర రంజాన్ మాస ఉపవాస శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఉపవాస దీక్షలను భక్తి శ్రద్ధలతో, విజయవంతగా పూర్తి చేసుకొని అల్లాఆశీస్సులు పొందాలన్నారు. మైనారిటీలకు రాజకీయంగా సముచిత స్థానం కలిగిస్తాని వారికి అండగా ఉంటా నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు , అయూబ్, దేశిది శేఖర్ రెడ్డి, జానీ, అజార్, సికిందర్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కల్పన పై దివ్యాంగులకు శిక్షణ

నిడమానూరు,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):నిడమనూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పనపై శనివారం సమభావన సంఘం భవనంలో అవగాహన సదస్సు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ





సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దివ్యాంగులకు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించే అవకాశాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. శిక్షణ ద్వారా వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసి, స్వంతంగా ఉపాధి ప్రారంభించేందుకు మార్గదర్శనం అందిస్తున్నామని తెలిపారు. మండలంలో మొత్తం 27 మంది దివ్యాంగ అభ్యర్థులను ఎంపిక చేసి వారికి శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు అవసరమైన పరికరాలు,యంత్రాలు,ఇతర ఉపకరణాలతో కూడిన కిట్లు అందజేశారు. ఈ కిట్లు వారి స్వయం ఉపాధి ప్రారంభానికి తోడ్పడతాయని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు సాయి తేజా,ఎం.ఓం ప్రకాశ్,మణికంఠ ,మండల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు,తదితరులు,పాల్గొన్నారు.

# నకిలీ ఫోన్ పే తో మోసం చేసిన వ్యక్తులు అరెస్ట్

## -హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు

హుజూర్ నగర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):
హుజూర్ నగర్ నియోజకవర్గంలో నకిలీ ఫోన్ పే ద్వారా పలువురు వ్యాపారస్తులను మోసం చేసిన వ్యక్తులను పట్టుబడి చేసి అరెస్టు చేసినట్లు హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు ముత్యాల గోపి, సిద్దాపురం కార్తీక్ అను వ్యక్తులు జలసాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో నకిలీ ఫోన్ పే యాప్ డౌన్లోడ్ చేసుకొని వివిధ ప్రదేశాలకు వెళ్లి కిరాణం సరుకులు కొనుగోలు చేసి తప్పుడు ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించి నమ్మించి మోసం చేశారు. సుమారు పది రోజుల వ్యవధిలోనే మేళ్లచెరువు, మఠంపల్లి, గరిడేపల్లి, హుజూర్ నగర్, మిర్యాలగూడ, త్రిపురారం ప్రాంతాల్లో కిరాణం షాపు వ్యాపారస్తులను నిజమైన ఫోన్ పే అని నమ్మించి నకిలీ ఫోన్ పే ద్వారా మోసం చేశారు. గరిడేపల్లి పీఎస్ పరిధిలోని కిరాణం షాపుకు వీరు కారులో వచ్చి కిరాణం సరుకులు కావాలని నమ్మించి అతని నుండి 25 వేల విలువగల సరుకులు కొనుగోలు చేసి నకిలీ ఫోన్ పే ద్వారా మోసగించారు. గరిడేపల్లి ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఏపీ39ఎన్ఎస్0820 నెంబర్ గల కారులో గరిడేపల్లి వైపు వస్తుండగా పట్టుబడి చేసి విచారించగా చేసిన నేరాలు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 1 లక్ష 26 వేల నగదు, రెండు సెల్ ఫోన్లు, ఏపీ39ఎన్ఎస్0820 నెంబర్ గల అమేజ్ కారును స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్సై బండి మోహన్ బాబు, గరిడేపల్లి ఎస్సై, ఐడి పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ కార్యక్రమం

### శాసనసభ్యులుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారిక లాంచనాలతో

**మునుగోడు, ఫిబ్రవరి,29, (ప్రజా జ్యోతి)**



మునుగోడు మండలనియోజకవర్గ లోని ఉన్న . కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది. ఆదివారం ఉదయం 11 గంటలకు నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదురుగా సర్వేనెంబర్ 78 లోని ప్రభుత్వ భూమి ఇరవై ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు కేటాయించడంతో భూమి పూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో అధికారిక లాంఛనాలతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### మంతపూరీ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి

**ఆలేరు ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపూరి గ్రామంలో ఎన్ఆర్జిఎస్ విధుల నుంచి పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి దిశగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సామర్థవంతంగా వినియోగించి పనులను నాణ్యత తో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



దంతూరి స్వామి, పేరపు రాములు, మాజీ సర్పంచ్ కర్రే ఎల్లయ్య, వార్డు సభ్యులు పల్లె భవాని ,ప్రేరేపి కృష్ణ, మక్కల రాములు, మధుసూదన్ రెడ్డి, సతీష్ ,సంతోష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల కృషితోనే విజయం సాధ్యం

### నందికొండ మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ,సుమన్

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీ నూతన చైర్మన్ తన విజయానికి సహకరించిన వారిని గౌరవిస్తూ కృతజ్ఞతా భావాన్ని చాటుకున్నారు





12వ వార్డులో నిర్వహించిన అభినందన సభలో మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ,సుమన్,ముఖ్య అతిథిగా పాల్గొని,తన గెలుపుకు వెన్నుముకగా నిలిచిన నాయకులను,కార్యకర్తలను ఘనంగా సన్మానించారు,తన గెలుపు కోసం నిరంతరం శ్రమించిన రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,కి చైర్మన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ,వారిని శాలువాలతో సత్కరించారు.వారి రాజకీయ అనుభవం,దిశానిర్దేశం ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాయని కొనియాడారు,12వ వార్డులో క్షేత్రస్థాయిలో పనిచేసిన సుమారు 50 మంది కార్యకర్తలను గుర్తించి,వారి సేవలకు గుర్తింపుగా సన్మాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పదవులు వస్తుంటాయి, పోతుంటాయి.కానీ కార్యకర్తల నమ్మకం, ప్రజల ప్రేమే శాశ్వతం అన్నారు,12వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణ బ్రహ్మానందరెడ్డి,కేరళ సురేష్‌లతో పాటు వార్డు ప్రముఖులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరికి సేవ కోసమే... ఉచిత వైద్య శిబిరం

### - భారీగా తరలివచ్చిన ప్రజలు

### - 750 మందికి పైగా ఉచిత పరీక్షలు

### - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)**




పుట్టిన ఊరికి సేవ చేయడం కోసము ఉచిత వైద్య శిబిరం మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తెలిపారు.శనివారం జానారెడ్డి విద్యను బోధించిన పాఠశాల ఎంపీ రఘువీర్ రెడ్డి విద్యను అభ్యసించిన అనుముల ప్రాథమిక పాఠశాలలో నిత్య వెల్ఫేర్ సొసైటీ వారి సౌజన్యంతో కుందూరు ఇషాన్విరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వైద్య శిబిరంలో అనుముల హాలియా మున్సిపాలిటీకి చెందిన సుమారు 750 మంది షుగర్ బిపి డెంటల్ కంటి సమస్యలు ఉన్న ప్రజలు విచ్చేసి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి డాక్టర్లు ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి కూతురు ఇషాన్విరెడ్డిని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,నిత్యా వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్ జి జి రాజు,ఇండియన్ స్కూల్ ప్రిన్సిపల్, కాకునూరి నారాయణ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ ఆంజనేయులు,దేపావత్ ప్రసాద్ నాయక్,ఎడవల్లి మేరి రంజిత్,నకరేకంటి అన్నపూర్ణ సైదులు,చిట్టిప్రోలు కరుణ సాగర్, బొంగరాలు ఏసు రాజు,మజహార్ మొయినుద్దీన్,పొదిల కృష్ణ, మహమ్మద్ బాబుద్దీన్,కృష్ణారెడ్డి, తక్కెళ్ళపల్లి సైదులు,గడ్డం రమణయ్య,షేక్ అన్వరుద్దీన్, సింగారపు నగేష్,పోలే మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల నాయకుడు కురిమిద్దె లింగయ్య

## వర్ధంతి సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి) : దిగవంగత కొరిమిద్దె లింగయ్య పేదల నాయకుడని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి లు అన్నారు. శనివారం రాత్రి సంస్థాన్ నారాయణపురం మండలం కోతులపురం గ్రామంలో సిపిఐ దిగవంగత నాయకుడు కురుమిద్ద లింగయ్య మూడవ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా



పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగయ్య జీవితాంతం పేద ప్రజల కోసం నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి ఉద్యమాలను నిర్వహించారన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట పట్టిన లింగయ్య జీవితం ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి కార్యకర్తలు ముందుకు నడవాలన్నారు. ఈ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య యాదవ్, పల్లె శేఖర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య, సుర్వి నరసింహ, గ్రామ సర్పంచ్ కురుమిద్ద వినోద, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లిలో మార్చి 2-5వరకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నిడమానూరు, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):ఎర్రబెల్లి లో మార్చి 2-5వరకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వాహకులు మాట్లాడుతూ మార్చి 7-10వరకు ఎర్రబెల్లి గ్రామ శివారులో వేంచేసియున్న శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా మార్చి 2-5వరకు జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఎర్రబెల్లి గ్రామంలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,ఎంపి రఘువీర్ రెడ్డి,బిజెపిరాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ లు వచ్చి ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు కబడ్డీ పోటీలు గెలుపొందిన వారికి మొదటి బహుమతిరూ. 30వేలు, ద్వితీయ బహుమతిరూ. 25వేలు,మూడో బహుమతి రూ. 20వేలు,నాల్గో బహుమతి రూ. 15వేలు, ఐదో బహుమతి రూ. 10వేలు,ఆరో బహుమతి రూ. 5వేలుబహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు పగిళ్ల శివ,ముడి పవన్,కంచర్ల రవి,ముదిగొండ్ల నరేష్ తదితరులు పేర్కొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**నూతనకల్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ సంబంధిత ప్రయోగాత్మక పాటవాలను తయారు చేసి ప్రదర్శించి అలరించారు. విద్యార్థులు వేసిన వేషధారణలు చూపలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక దేశ పౌర పురస్కారం భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం,ఒక మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికి వైద్యుడిగా మారిన వైజ్ఞానిక యోధుడు,ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తులలో సర్ సివి రామన్ అగ్రగన్యుడు అని కొనియాడారు. భారతీయ వైజ్ఞానిక ప్రతిభను ప్రపంచానికి తెలియజేసిన రోజుగా ఈ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రయోగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,ముగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న, మహమ్మద్ మతిన్,నల్లగొండ వెంకట్,ముగుళ్ల మధుసూదన్, సౌమ్య,ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, సునీత,హేమలత,యాస్మిన్, ప్రియాంక,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోటగిరి సాయి దాత్రిక్ పుట్టినరోజు వేడుకలు

**నల్గొండ టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల వెలిశాల కాలనీలో సమాచార హక్కు వికాస సమితి సలహాదారులు కోటగిరి దైవాదీనం మనువడు, రామకృష్ణ కుమారుడు సాయి ధాత్రిక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాలనీ వాసుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా . యర్రమాద కృష్ణారెడ్డి, రాష్ట్ర సలహాదారులు కోటగిరి దైవాదీనం, రాష్ట్ర కార్యదర్శి బోగరి రామకృష్ణ హాజరై బాలుడికి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు ఉన్నత విద్యలు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.





వేడుకల సందర్భంగా సాయి దాత్రిక్ (చెర్రీ) కి మిఠాయిలు పంపిణీ చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కాలనీలో ప్రముఖులు, బంధుమిత్రులు పాల్గొని కోటగిరి రామకృష్ణ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి పిసాటి చంద్ర శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..

**నూతనకల్.. ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అలుగునూర్, పెదనెమిల గ్రామాలలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలుగునూరులో ఎమ్మెల్యేగా హాద్రిక,కలెక్టర్ గా తన్వి,డీఈవో చందన,ఎంఈఓ లౌక్య, సర్పంచ్ కార్తీక్, హెచ్ఎం గా సాత్విక్ లు,పెదనెమిల లో కలెక్టర్ గా హర్షిత్, డీఈవోగా సిహెచ్ అ బి, ం ా ఎ ్ ు , ఎ ం ఈ ఓ చంద్రశేఖర్,కాంప్లెక్స్ హెచ్ఎం సిహెచ్ శివకుమార్,సర్పంచ్ ఎస్ యోగిత,పాఠశాల హెచ్ఎంగా సిహెచ్ ఆరాధ్య, ఉపాధ్యాయులుగా సాత్విక్, అన్విత,శివాని,రేణుక,శివ,నందన, నవదీప్,చందన,మనస్విన్ లు వేషధారణలు ధరించి ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అభినయించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉప్పు నాగయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాస్,రేణుక,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కోళ్ల శోభ,వార్డు మెంబర్ సతీష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేరేడు చర్లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**నేరేడుచర్ల ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జనసేన ఆధ్వర్యంలో 500 మందికి ఉచిత వైద్య సేవలు -- ముఖ్య అతిథిగా సినీ హీరో తనీష్ అల్లాడి.. కార్యక్రమాన్ని 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల ఆరూరీ విజయలక్ష్మి నాగేశ్వరరావు సమన్వయంతో నిర్వహించారు
క్యాంప్ అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తనీష్ మాట్లాడుతూ, నేరేడుచర్ల మున్సిపాలిటీలోని
500 మందికి వైద్య పరీక్షలు -- కంటి పరీక్షలకు విశేష స్పందన ఉందని
ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో సుమారు 500 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు కూడా నిర్వహించి, అవసరమైన వారికి వెంటనే కళ్లజోడులు అందజేశారు.
వైద్యుల బృందం సేవలు
క్యాంప్‌లో పలువురు నిపుణులైన వైద్యులు సేవలందించారు.
డాక్టర్ మాధవ రెడ్డి కంటి వైద్య నిపుణులు
డాక్టర్ మణికంఠ గౌడ్ ఫిజిషియన్, మక్తల్
డాక్టర్ కె. ప్రియాంక -- స్త్రీ రోగ నిపుణులు
డాక్టర్ శ్రీజ -- స్త్రీ వైద్య నిపుణులు
డాక్టర్ తిరుమల్ -- జనరల్ సర్జన్
పారామెడికల్ సిబ్బంది శాంతి, బాలరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు అవసరమైన సహాయం ఎప్పుడైనా అందించేందుకు కట్టుబడి ఉన్నారని తనీష్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పార్టీ



పనిచేస్తోందన్నారు.కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

**సెన్సార్ బోర్డును తప్పుపట్టిన హైకోర్టు**

**తిరువనంతపురం,**

సరిగ్గా విడుదలకు ఒక్కరోజు ముందు 'ది కేరళ స్టోరీ2' మూవీకి న్యాయపరంగా ఎదురుదెబ్బ తగిలింది. సినిమా ప్రచార చిత్రంలో కేరళను తప్పుగా చూపించారని, మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల వేదికగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా విడుదలపై స్టే విధించాలని, సెన్సార్ సర్టిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై గురువారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) తీరును హైకోర్టు తప్పుపట్టింది. సినిమా పునః పరిశీలించాల్సిందిగా జస్టిస్ కురియన్ థామస్ సీబీఎఫ్‌సీకి సూచించారు. అప్పటివరకూ సినిమా విడుదలపై స్టే విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా ఈ సినిమా రూపొందింది. దీనికి కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించారు.

# వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,**

వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

# సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పుపట్టిన కోర్టు

**ప్రాంతాల వారీగా నేరాన్ని నిర్ధారించలేమని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ లిక్కర్ కేసులో 'సౌత్ గ్రూప్' పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరైన పద్ధతి కాదని న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప్' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప్' అని ఎందుకు పేరు పెట్టలేదని... ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది. నిందితుడిని అతని చర్యల ఆధారంగా మాత్రమే విచారించాలని సూచించింది. అతని జాతి, ప్రాంతం, జాతీయత వంటి అంశాలను ఈ కేసులోకి లాగడం తగదని పేర్కొంది. ఇలా చేయడం న్యాయమైన విచారణ హక్కుకు విరుద్ధమని తెలిపింది. అమెరికా కోర్టు ఇచ్చిన ఒక తీర్పును కూడా ఉదాహరణగా సీబీఐ కోర్టు ప్రస్తావించింది. జాతి లేదా జాతీయత ఆధారంగా నిందితులను పిలవడం తప్పని అక్కడ కూడా చెప్పారని న్యాయస్థానం గుర్తు చేసింది. ఇకపై చార్జ్‌షీట్లు తయారు చేసే సమయంలో దర్యాప్తు సంస్థ చాలా జాగ్రత్తగా ఉండాలని సీబీఐ కోర్టు హెచ్చరికలు జారీ చేసింది. నిందితుల గురించి తటస్థంగా, సాక్ష్యాల ఆధారంగా మాత్రమే రాయాలని సూచించింది. ప్రాంతం, గుర్తింపు వంటి అంశాలను ఉపయోగించడం మానుకోవాలని మందలించింది. నిందితుడు చేసిన నేరాన్ని మాత్రమే చూడాలని.. అతను ఎక్కడి వారన్నది కాదని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.

# ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

**నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి**

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయి ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆయన స్థానంలో సాయి ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఉదయం ఆయన ఏపీ సచివాలయంలో నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన జి.సాయి ప్రసాద్ ఎంటెక్ పూర్తిచేశారు. 1991 ఐఏఎస్‌కు ఎంపికై 1992 నుంచి 1993 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం 1993 నుంచి 1995 వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. 1997 నుంచి 1998 వరకు కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకూ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. 2010 నుంచి 2011 వరకు ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సాయి ప్రసాద్ శనివారం నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త

**సిఎం సహాయనిధి నుంచి చెక్కును అందించిన ఎమ్మెల్యే**

**నెల్లూరు,**

కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త గొర్రెపాటి శ్రీనివాసులు రెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3,74,585 ఆర్థిక సాయం మంజూరైంది. శుక్రవారం ఆ చెక్కును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షుడు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ గంగవరం తెదేపా కార్యకర్త గొర్రపాటి శ్రీనివాసులు రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి తెలియజేయగానే.. ఆమె నేరుగా ఆయన ఇంటికి వచ్చి పరామర్శించారు. అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా రూ.3,74,585 ఆర్థిక సహాయం మంజూరయ్యేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. కార్యకర్తల సంక్షేమానికి తెదేపా చేస్తున్న కృషిని కొనియాడారు. ఎమ్మెల్యే వెంట గంగవరం తెదేపా అధ్యక్షులు తలారి ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

# 12వ రోజుకు చేరుకున్న ఎపి అసెంబ్లీ సమావేశాలు

**వాట్సాప్ ద్వారా 943 రకాల సేవలు అందిస్తున్నాం**

**యూనివర్సిటీలను భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వ**

**ప్రశ్నోత్తరాల సమయంలో సభలో లోకేశ్ వెల్లడి**

అమరావతి,
ఏపీ అసెంబ్లీ సమావేశాలు 12వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ప్రశ్నోత్తరాలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభ కార్యకలాపాలను ప్రారంభించారు. ప్రస్తుతం 943 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటి వరకు కోటి 40 లక్షల మంది ప్రజలు ఈ సేవలను పొందారని వివరించారుఏపీ శాసనసభలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. . వాట్సాప్ గవర్నెన్స్‌కు కృత్రిమ మేధస్సును జోడించి యూజర్ ఫ్రెండ్లీగా మార్చామని చెప్పారు. ఉన్న సౌకర్యాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చేశామని తెలిపారు. ఈ వ్యవస్థను మరింత ఆధునీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. వేగంగా స్పందించడం, రసీదులు తక్షణమే అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.